రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 23, 2014

# చెప్పుకోవడానికి ఏమీ లేదు, చూపించడానికీ ఏమీలేదు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

రాజకీయ ఎదురుగాలులు వీస్తున్నప్పుడు వాటిని ఎదుర్కొనే సంసిద్ధతను కోల్పోయిన తరువాత, ఇప్పుడు యు.పి.ఎ. లోని ఇద్దరు మంత్రులు నోరు తెరిచారు. పి. చిదంబరం వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యు.ఇ.ఎఫ్.) సమావేశంలో పాల్గొనేందుకు దావోస్ లో ఉన్నారు. వివిధ దేశాల రాజకీయ, వ్యాపార నాయకులు కలిసినప్పుడు, ఆయన భారత ఆర్థిక వ్యవస్థను గురించి చెబుతారని అందరూ ఆశిస్తారు. కానీ ఆయన బీజేపీని, మోడీని గురించి మాట్లాడాలని నిర్ణయించారు. జాతీయ ఆర్థిక వ్యవస్థను నిర్వహించడానికి బీజేపికి గల శక్తి సామర్థ్యాలను ఆయన ప్రశ్నించారు. 1998 నుండి 2004 వరకు భారత ఆర్థిక వ్యవస్థ నిర్వహణపై అక్కడున్న ప్రేక్షకులకు ఇంకా గుర్తుండే ఉంటుంది. ఆ సమయంలో చెప్పుకోదగిన తప్పిదాలేమీ లేవు. ఆయన బీజేపి, మోడీలపై ప్రస్తావన తెచ్చిన రోజే, మూడీస్ అనే సంస్థ భారత దేశంపై ఒక నివేదికను విడుదల చేసింది, దానిని పత్రికలు విరివిగా ప్రచురించాయి. దేశ భవిష్యత్తులో పెద్ద మలుపు నరేంద్ర మోడీగారి నాయకత్వంలో రానున్న రాజకీయ మార్పు కోసం ఇప్పుడు పరిశ్రమలు ఎదురు చూస్తున్నాయి, అని అది తెలిపింది.

కపిల్ సిబల్ ఆయనలవరచుకొన్న అలవాటైన ప్రక్రియతో ప్రతిపక్షాన్ని దుయ్యబట్టే ప్రయత్నం చేసారు. ఆయన బ్లాగులో నరేంద్ర మోడీని ‘అమ్మకందారు’ గాను, అరవింద్ కేజ్రీవాల్ ను ‘బొమ్మలాటగాడు’ గాను సంబోధించారు. ఆయన, వారి ఆర్థిక మంత్రిగార్లు ఒక నిజాన్ని మరిచారు, అదేమిటంటే మధ్య ప్రదేశ్, ఛత్తీస్ గర్, రాజస్తాను, గుజరాత్, గోవా లను ఇప్పుడు మెరుగైన పాలనా గలిగిన రాష్ట్రాలుగా పరిగణిస్తున్నారు, ఎందుకంటే వారి గరిష్ట రాష్ట్ర ఉత్పత్తుల (ఎస్.జి.డి.పి.) ఎదుగుదల దేశం సగటు కంటే ఎంతో ఎక్కువగా

ఉన్నది, అందులో మూడింటిని ఇదివరకు 'బీమారు' (జబ్బు పడిన) రాష్ట్రాలు అనేవారు.  ఎం.పి., గుజరాత్ రాష్ట్రాలు వ్యవసాయ రంగంలో ప్రగతిని రెండంకెలలో సాధించి ప్రజాభివృద్ధికి పాటుపడుతున్నాయి.

కానీ కపిల్ సిబల్ గారు 'అమ్మకందారు' అనే మాట విభిన్నమైనది. "బి.ఎస్. యదియూరప్ప బీజేపీలో చేరడంపై మోడీ నిశబ్దంగా ఎందుకున్నారు," అని అడిగారు. ఆ తరువాత ఆయన బీజేపి పాలిత రాష్ట్రాలలో మంత్రులకు వ్యతిరేకంగా చేసిన నిరూపణకాని అభియోగాలపై ప్రస్తావించారు.

యదియూరప్పపై చార్జి షీటు వేసిన మరుక్షణమే పార్టీ ఆయనను రాజీనామా చేయమని కోరింది. దానివలన కర్నాటక శాఖలో చీలిక వచ్చింది, తద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోల్పోవడం లాంటి నష్టం వాటిల్లింది. ఈ రోజు ఆయన ఒక్క షరతు కూడా పెట్టకుండా పార్టీలో చేరారు. ఆయనపై ఉన్న కొన్ని ఆరోపణలను హై కోర్టు కొట్టేసింది, మిగిలిన వాటిలో న్యాయ విచారణ కొనసాగడం లేదు. పార్టీ అతనికి ఎటువంటి పదవినీ కట్టబెట్ట లేదు, కానీ అతను తాను బీజేపి కొరకు ఎటువంటి షరత్తూ లేకుండా పని చేస్తానని తెలిపారు.

దీనితో కపిల్ సిబల్ గారి పార్టీ ఇటువంటి సందర్భాల్లో వ్యవహరిస్తున్న తీరును పోల్చిచూడండి. అది నిందితుడుగా ఖరారైన లాలు ప్రసాద్ యాదవ్ తో చుట్టరికం కుదుర్చుకొన్నది. గవర్నరు నుండి అనుమతిని తిరస్కరించడం ద్వారా దాని గత ముఖ్య మంత్రి అయిన అశోక్ చవాన్ పై ఉన్న అభియోగంపై న్యాయ విచారణ జరగకుండా చేసింది. అతని ప్రభుత్వం ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చిన అతిపెద్ద సంఖ్యలో బడా అవినీతి కేసుల్లో పాలుపంచుకోన్నది, వాటిల్లో ముఖ్యమైనవి  2జి స్పెక్ట్రం కేటాయింపు కేసులు లేక బొగ్గు కేటాయింపుల కుంబకోణం. దేశంలోని అనేక బొగ్గు గనుల్లో ఇప్పుడు పనులు స్తబ్ధతను ఎదుర్కోవడంతో భారత దేశ విద్యుత్ వ్యవస్థ ఇబ్బందుల్లో పడిపోయింది. ఆయన పార్టీ నాయకత్వం హిమాచల్ ప్రదేశ్ ముఖ్య మంత్రిపై లంచాలు పొందినట్టు బ్యాంకు చెక్కుల ద్వారా నిరూపితం అవుతున్నప్పటికీ, చర్యలు తీసుకోలేకున్నది. ఆయన పార్టీలోని నాయకుల కుమారులు, అల్లుళ్ళు జరిపే లావాదేవీలను గురించి కపిల్ గారికి తెలియదని నేననుకోను. ఈ దేశ చరిత్రలోనే ఆయన పార్టీ అతిపెద్ద అవినీతిపరమైన ప్రభుత్వాన్ని ఇచ్చింది అన్న ఆలోచన బలంగా ఉన్నది. భారత ఆర్థిక వ్యవస్థపై ఉడిగిన నమ్మకంతో పెట్టుబడిదారులు

కనిపించకుండా పోయారు. దానికి తోడు పెట్టుబడులు దేశం విడిచి వెళ్లిపోతున్నాయి. ధరల పెరుగుదల, అవినీతి అంశాలు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దానిని ఓటమిపాలు చేసారు. ప్రభుత్వం, పార్టీ నాయకులు ఉత్తేజపరిచే శక్తిని కోల్పోయారు. ఆ పార్టీ ఎన్నికలకు 'అతితక్కువ ఆశతో' పాల్గొంతున్నదని దాని ఆర్థిక మంత్రి నిన్న ఒప్పుకొన్నారు. ఈ సారి కాంగేస్ పార్టీ పార్లమెంటు ఎన్నికలలో దాని చరిత్రలోనే అతి తక్కువ సీట్లను పొందనున్నది.

ఆ పార్టీ తమ ప్రత్యర్థులను అమ్మకందారులనో, బొమ్మలాటగాల్లనో ఎక్కిరించవచ్చు. చింతించాల్సిన విషయం ఏమిటంటే, దేశ ఓటర్లకు చెప్పుకోవడానికిగానీ, చూపించడానికి గానీ కాంగ్రెస్ పార్టీ దగ్గర ఏమీలేదు.

✲✲✲✲✲